# గ్రామీణ నిరుపేదలను గుర్తించడానికి నియమించిన కమిటీ?

## పేదరికం

- కనీస అవసరాలు కూడా తీరని స్థితిని పేదరికం అంటారు. కనీస అవసరాలు అంటే ఆహారం, మరో ఐదు ఆహారేతర అంశాలు. అవి.. వస్త్రాలు, గృహ వసతి, పాద రక్షలు, మన్నికగల వస్తువులు, విద్య, వ్యవస్థాపక వైద్య ఖర్చులు.
- నేషనల్ శాంపిల్ సర్వే ఆర్గనైజేషన్ దేశంలో పేదరికాన్ని గణించే అధికారిక సంస్థ.
- పేదరికాన్ని ఐదు సంవత్సరాలకొకసారి లెక్కించేవారు.
- ప్రస్తుతం పేదరికాన్ని నేషనల్ స్టాటికల్ ఆఫీస్ బహుముఖ పేదరికాన్ని లెక్కిస్తే నీతి ఆయోగ్ విడుదల చేస్తుంది.
- దేశంలో పేదరికం నిరపేక్ష పేదరికం.
- దేశంలో పేదరికాన్ని అంచనా వేయడానికి నీతి ఆయోగ్ రూపొందించిన దారిద్ర్యరేఖను లేదా పేదరిక రేఖను ఉపయోగిస్తున్నారు.
- డా.వీఎం దండేకర్, నీలకంఠ రథ్ పేదరిక రేఖను రూపొందించారు. వీరి గ్రంథం 'Poverty in India'
- పేదరికం అనేది ఆర్థిక, సామాజిక సమస్య.
- ప్రపంచ బ్యాంకు నిర్వచనం ప్రకారం కనీస జీవన ప్రమాణాన్ని కూడా పొందలేని స్థితినే పేదరికం అంటారు.

**పేదరికం రెండు రకాలు**

**1. నిరపేక్ష పేదరికం**

- వ్యక్తి జీవించడానికి కావాల్సిన కనీస అవసరాలు కూడా లేని స్థితిని నిరపేక్ష పేదరికం అంటారు.
- ఇది ఎక్కువగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఉంటుంది.

**2. సాపేక్ష పేదరికం**

- ఇది సమాజంలో ఆదాయ అసమానతలకు సంబంధించింది.
- ఎక్కువ తక్కువ ఆదాయం గల ప్రజల జీవన ప్రమాణాన్ని పోల్చి దీన్ని తెలుపుతారు. దీన్ని లారెంజ్ వక్రరేఖ ద్వారా కొలుస్తారు.

**పేదరిక రేఖ (దారిద్ర్యరేఖ)**

- ఒక వ్యక్తి జీవించడానికి కావాల్సిన ప్రాథమిక అవసరాలను నిర్ణయించి వాటిని పొందేందుకు చేయాల్సిన వ్యయం ఆధారంగా పేదరిక రేఖను నిర్ధారిస్తారు.
- నిర్ధారిత రేఖ కంటే తక్కువ ఆదాయం పొందే వారిని దారిద్ర్య రేఖకు దిగువ ఉన్నవారిగా గుర్తిస్తారు.

**దేశంలో పేదరిక అంచనాలు**

- స్వాతంత్ర్యానికి పూర్వం దాదాబాయ్ నౌరోజీ 'Poverty and Un-British Rule in India' గ్రంథంలో పేదరిక అంచనాలు తెలియజేశాడు.
- 1969లో పౌష్టికాహార నిపుణుల సంఘం లభ్య మయ్యే పోషకాహార స్థాయిని కేలరీల్లో తెలుపుతూ గ్రామీణ ప్రాంతాల్లో 2,400 కేలరీలు, పట్టణ ప్రాంతాల్లో 2,100 కేలరీల శక్తిని కనీస పోషకాహార శక్తిగా నిర్ధారిస్తారు. ఇది పొందలేని వారిని పేదలుగా గుర్తించారు.
- పేదరికం గోవా రాష్ట్రంలో 5.09 శాతం, కేరళలో 7.05 శాతంగా ఉంది. దేశంలో ఈ రాష్ట్రాల్లోనే పేదరికం తక్కువగా ఉంది.
- కేంద్రపాలిత ప్రాంతాల్లో పరిశీలిస్తే అధికంగా దాద్రా నగర్ హవేలిలో 39.3 శాతంగా ఉంది. అండమాన్ నికోబార్‌లో (1 శాతం) తక్కువగా ఉంది.
- ఎన్ఎస్ఎస్‌వో ప్రకారం (2011-12) దేశంలో పేదరికం 21.9 శాతంగా ఉంది. పట్టణ ప్రాంతంలో 13.7, గ్రామీణ ప్రాంతంలో 25.7 శాతంగా ఉంది.



ఆర్ఆర్‌బీ, గ్రూప్స్ ప్రత్యేకం
ఎకానమీ

**సురేశ్ టెండూల్కర్ కమిటీ**

- పేదరికపు అంచనా పద్ధతిని సమీక్షించిన నూతన పేదరిక సూచీని రూపొందించేందుకు 2005లో ప్రణాళికా సంఘం నియమించింది.

**పేదరిక కొలమాన పద్ధతులు**

- హెడ్ కౌంట్ రేషియో (హెచ్‌సీఆర్): - పేదరికాన్ని ప్రపంచవ్యాప్తంగా, భారత్‌లో ఈ పద్ధతి ద్వారానే గణిస్తారు.
- హెచ్‌సీఆర్ = బీపీఎల్ జనాభా/మొత్తం జనాభా X 100. ఇది పేదరిక శాతాన్ని గణిస్తుంది. కానీ పేదల్లో ఉన్న తీవ్రతను తెలియజేయదు. ఉదా: రూ.300 ను పేదరికపు గీతగా నిర్ణయిస్తే రూ. 250 వ్యయం చేసేవారిని, రూ. 50 వ్యయం చేసేవారిని పేదలుగానే గుర్తిస్తుంది.
- వాస్తవానికి రూ.250 వ్యయం చేసేవారి కంటే రూ.50 వ్యయం చేసేవారి పేదరిక తీవ్రత ఎక్కువగా ఉంటుంది. అంటే ఇది పేదల్లో గల ఆదాయ అంతరాలను సూచించదు.
- పావర్టీ గ్యాప్: పేదరిక తీవ్రతను పేదల్లో గల అంతరాలను తెలుసుకునేందుకు దీన్ని ఉపయోగిస్తారు. గౌరవ్ దత్, రావెల్లిన్‌లు దీన్ని ఉపయోగించారు.
- పేదరిక అంతరం= దారిద్ర్య రేఖ-బీపీఎల్ ప్రజల సగటు ఆధారం/ దారిద్ర్య రేఖ
- రెండు దేశాలకు దీన్ని గణించేటప్పుడు పేదరికపు అంతరం తక్కువ విలువ ఉన్న దేశంలో అంతరాలు తక్కువ ఉన్నాయనీ, ఎక్కువ విలువ ఉన్న దేశంలో అంతరాలెక్కువున్నాయ ని చెప్పొచ్చు.
- పావర్టీ గ్యాప్‌ను శాతంలో వ్యక్తపరిస్తే పావర్టీ గ్యాప్ ఇండెక్స్ వస్తుంది.
- జాతీయ దారిద్ర్య రేఖకు, రాష్ట్రంలో సగటు తలసరి వినియోగ వ్యయానికి మధ్యగల వ్యత్యాసం బట్టి రాష్ట్రాల్లో పేదరిక తీవ్రతను లెక్కించవచ్చు.
- సెన్ ఇండెక్స్: సంక్షేమ ఆర్థిక వేత్త అమర్థ్యసేన్ దీన్ని అభివృద్ధి చేశారు.
- పేదవారి ఆదాయాల్లో గల అంతరాలను తీసుకొని పేదరికపు గీతకు ఎక్కువ దూరంలోనున్న వారికి ఎక్కువ భారాన్ని, పేదరిక గీతకు దగ్గరగా ఉన్నవారికి తక్కువ భారాన్ని ఇస్తుంది.
- పేదరిక గీతకు దగ్గరగా ఉన్నవారిని పైకి తీసుకొచ్చే కంటే పేదరిక గీతకు దూరంగా ఉన్న వారిని పైకి తీసుకురావడం వల్ల సమాజ సంక్షేమం ఎక్కువ పెరుగుతుందని వివరించాడు.
- అమర్త్యసేన్‌కు సంక్షేమ అర్థశాస్త్రంలో కృషికి గాను 1998లో నోబెల్ బహుమతి లభించింది. 'Choice of Techniques' అనే గ్రంథాన్ని రచించాడు.

**పేదరికంపై వేసిన కమిటీలు**

- డా.వైకే అలఘ్ కమిటీ- 1977
- సురేశ్ టెండూల్కర్ కమిటీ- 2005
- అరవింద్ పనగారియా- 2015
- ప్రొ.లక్డావాలా కమిటీ- 1989
- రంగరాజన్ కమిటీ- 2012

**పేదరిక విషయంలో కుటుంబాలపై అధ్యయనం చేసిన కమిటీలు**

- ఎన్‌సీ సక్సేనా కమిటీ- 2008
- ఎస్ఆర్ హాసీ కమిటీ- 2010

**ఎన్‌సీ సక్సేనా కమిటీ**

- గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేద కుటుంబాలను గుర్తించడానికి సరైన పద్ధతులను సూచించడానికి గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ 2008లో ఈ కమిటీని నియమించింది.
- ఈ కమిటీ 2009లో నివేదికను సమర్పించింది.
- ఈ కమిటీ మూడు విధానాలను సూచించింది. అవి..
  1. ఆటోమేటిక్ మినహాయింపు పద్ధతి
  2. ఆటోమేటిక్ ఇన్‌క్లూజివ్ పద్ధతి
  3. రాష్ట్ర ప్రభుత్వాల గణాంకాలు

1. ఆటోమేటిక్ ఎక్స్‌క్లూజన్ ద్వారా కొన్ని కుటుంబాలను దారిద్ర్యరేఖకు దిగువ కుటుంబాల నుంచి మినహాయించాలి.

- జిల్లా వ్యవసాయ కుటుంబ సగటు కమతానికి రెట్టింపు భూమి ఉన్నవారు.
- మూడు చక్రాల వాహనం గలవారు.
- ట్రాక్టర్ వంటి యంత్రాలు కలిగిన వారు.
- గ్రామాల్లో నెలకు రూ.10,000 జీతం పొందే వ్యక్తులున్న కుటుంబాలు.
- ఆదాయ పన్ను చెల్లిస్తున్న కుటుంబాలు
- నీటి పారుదల సౌకర్యం కలిగిన హెక్టార్ లేదా అంతకంటే అధిక భూమి కలిగినవారు.
- ఐదెకరాలు లేదా అంతకంటే ఎక్కువ మెట్ట వ్యవసాయ భూమి
- సిమెంట్ గోడలతో మూడు గదులు లేదా అంతకంటే అధిక గదుల గృహ వసతి గల కుటుంబాలు
- ప్రభుత్వ లేదా ప్రైవేటు రంగంలోని కుటుంబంలో కనీసం ఒకరు ఉద్యోగం కలిగి ఉన్న కుటుంబాలు
- రూ.50,000 అంతకంటే అధికంగా పంట రుణాలు పొందుతున్న కుటుంబాలు
- ల్యాండ్‌లైన్, రిఫ్రిజిరేటర్ సౌకర్యం గల కుటుంబాలు

2. ఆటోమేటిక్ ఇన్‌క్లూజన్ ద్వారా కొన్ని కుటుంబాలను దారిద్ర్య రేఖకు దిగువకు చేర్చాలి.

- ఆదిమ గిరిజన సమూహాలు
- మహాదళిత సమూహాలు
- వికలాంగులు ప్రధాన ఆహార సంపాదకుడిగా ఉన్న కుటుంబాలు
- భిక్షాటన, చేతులతో పారిశుద్ధ్యం చేస్తున్న కుటుంబాలు

3. మూడో విధానంలో రాష్ట్ర ప్రభుత్వాలు అదనంగా నిబంధనలు చేర్చి దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలను గుర్తించవచ్చు.

**ఎస్ఆర్ హాసీ కమిటీ**

- 2010లో పట్టణ ప్రాంత నిరుపేద కుటుంబాలను గుర్తించడానికి నూతన ప్రాతిపదికన అందించడానికి ఈ కమిటీని ఏర్పాటు చేశారు.
- ఈ కమిటీ మూడు స్టెప్‌ల విధానం సిఫారసు చేసింది.

1. ఆటోమేటిక్ ఎక్స్‌క్లూజన్ ద్వారా దారిద్ర్య రేఖ దిగువ కుటుంబాల నుంచి మినహాయించాలి.

- రిఫ్రిజిరేటర్, రెండు చక్రాల వాహనం, టెలిఫోన్ సదుపాయం, వాషింగ్ మిషన్ అనే నాలుగింటిలో ఏవేని మూడు కలిగి ఉన్న ఆ కుటుంబాల్లో పేదరికంలో లేదని భావించాలి.
- నాలుగు చక్రాల వాహనం, ఏసీ, ఇంటర్నెట్ సౌకర్యాలతో గల కంప్యూటర్ లేదా ల్యాప్‌టాప్... ఈ మూడు వస్తువుల్లో ఏదైనా ఒక వస్తువు గల కుటుంబాన్ని పేదరికంలో లేదని భావించాలి.
- నాలుగు లేదా అంతకుమించి గదులున్న గృహం ఉన్న కుటుంబాలు

2. ఆటోమేటిక్ ఇన్‌క్లూజన్ ద్వారా దారిద్ర్య రేఖ దిగువ కుటుంబాలుగా పరిగణించాలి.

- గృహాలు లేని కుటుంబాలు, సాంఘిక వృత్తి పరమైన పేదరిక సమస్యలను ఎదుర్కొనే వారిని బీపీఎల్‌లో చేర్చాలి.
- ఒక కుటుంబంలో సభ్యులు యాచక వృత్తిలో గాని, రాళ్లు కొట్టుకునే వృత్తిలోగాని, వీధులు ఊడ్చే వృత్తిలోగాని, పారిశుద్ధ్య కార్మికులుగాని ఉంటే ఆ కుటుంబాన్ని బీపీఎల్ కుటుంబంలో చేర్చాలి.

3. పేదరికానికి సంబంధించిన ఇతర అంశాలు పరిగణించి బీపీఎల్ కుటుంబాలుగా నిర్ణయించాలి.

**భారత్‌లో జనాభా లెక్కల ప్రకారం పేదరికం**

- 1991 జనాభా లెక్కల ప్రకారం భారత్ పేదరికం 29.9 శాతం.
- 2001 జనాభా లెక్కల ప్రకారం పేదరికం 26 శాతం.
- 2011 జనాభా లెక్కల ప్రకారం పేదరికం 22 శాతం.
- మతాల వారీగా పేదరికపు రేటు (2011-12 డేటా ప్రకారం)
- బౌద్ధులు (35 శాతం)
- ముస్లింలు (25.4 శాతం)
- హిందువులు (21.9 శాతం)
- క్రైస్తవులు (16.4 శాతం)
- సిక్కులు (5.9 శాతం)
- జైనులు (3.3 శాతం)
- దేశ సగటు పేదరికపు రేటు కంటే బౌద్ధులు, ముస్లింలలో అధికంగా ఉంది.
- 4. ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం, యూఎన్‌డీపీ దీన్ని అభివృద్ధి చేస్తున్నారు. ఆయుర్దాయం, అక్షరాస్యత, జీవన ప్రమాణం ఆధారంగా దీన్ని రూపొందిస్తున్నారు.
- నీతి ఆయోగ్ దేశంలో బహుళకోణ పేదరిక సూచికను విడుదల చేస్తుంది. ఇందులో మూడు అంశాలు, 12 సూచికలు ఉంటాయి. అవి..

1. **ఆరోగ్యం**

- పోషకాహారం (భారితం 1/6)
- చిన్నపిల్లలు లేదా కౌమార పిల్లల మరణాలు (భారితం 1/12)
- మాతృ మరణాలు లేదా ఆరోగ్యం (భారితం 1/12)

2. **విద్య (భారితం 1/3)**

- పాఠశాలలో బాలల నమోదు (భారితం 1/6)

3. **జీవన ప్రమాణాలు (భారితం 1/3)**

- వంట ఇంధనం (భారితం 1/21)
- పారిశుద్ధ్యం (భారితం 1/21)
- తాగునీరు (భారితం 1/21)
- ఇల్లు/ గృహవసతి (భారితం 1/21)
- విద్యుత్ సౌకర్యం (భారితం 1/21)
- ఆస్తులు (భారితం 1/21)
- బ్యాంకు ఖాతా (భారితం 1/21)
- అత్యంత అణగారిన వర్గాలు కోల్పోయిన అంశాలను విశదీకరించడానికి ఈ సూచిక ప్రవేశపెట్టారు. అంటే ఒకే సమయంలో బహు కారకాలను కోల్పోయిన కుటుంబాల అధ్యయనానికి సూచిక అవసరం.
- భారిత సూచికల్లో ఎవరైతే కనీసం 33 శాతం కోల్పోతారో వారిని బహుముఖ పేదలుగా భావిస్తారు.

**జీబీకే పబ్లికేషన్స్, హైదరాబాద్**

## విద్య, ఉద్యోగ సమాచారం

### బీసీపీఎల్‌లో...

**బ్రహ్మపుత్ర క్రాకర్ అండ్ పాలిమర్ లిమిటెడ్ (బీసీపీఎల్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 27
- **పోస్టులు:** డీజీఎం, సీనియర్ ఇంజినీర్, సీనియర్ ఆఫీసర్, ఆఫీసర్
- **విభాగాలు:** ఐటీ, ఎఫ్ అండ్ ఏ, ల్యాబొరేటరీ, మెకానికల్, మార్కెటింగ్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూన్ 17
- **వెబ్‌సైట్:** https://bcplonline.co.in

### టీఐఎఫ్ఆర్‌లో...

**ముంబైలోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ (టీఐఎఫ్ఆర్)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 7
- **పోస్టులు:** సైంటిఫిక్ ఆఫీసర్, జూనియర్ ఇంజినీర్, ట్రేడ్స్‌మ్యాన్
- **విభాగాలు:** కార్పెంటర్, ఫిట్టర్, మెషినిస్ట్-మిల్లర్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూన్ 7
- **వెబ్‌సైట్:** http://www.tifr.res.in

### ఎన్‌పీసీసీలో...

**నేషనల్ ప్రాజెక్ట్స్ కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్‌పీసీసీ)లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 25
- **పోస్టులు:** సైట్ ఇంజినీర్, జూనియర్ ఇంజినీర్, సీనియర్ అసోసియేట్, అసిస్టెంట్
- **ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా
- **ఇంటర్వ్యూ తేదీలు:** మే 26- 29 మధ్య నిర్వహిస్తారు.
- **వెబ్‌సైట్:** www.npcc.gov.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

- గ్రూప్-1, ఆర్ ఆర్ బి : జనరల్ ఎస్సే, పాలిటీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

---

ఆర్ఆర్‌బీ, గ్రూప్స్ ప్రత్యేకం
పాలిటీ

# శాసన నిర్మాణ ప్రక్రియను ఏ దేశం నుంచి గ్రహించారు?

1. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం 2000లోని ప్రకరణ 66(ఎ)ను సుప్రీంకోర్టు శ్రేయా సింఘాల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో కింది ప్రాథమిక హక్కుకు భంగం వాటిల్లేదిగా ఉందని కొట్టి వేసింది?
   1. వాక్, భావ ప్రకటన స్వాతంత్ర్యం
   2. ఏ వృత్తినైనా, వ్యాపారమైనా చేసుకునే స్వాతంత్ర్యం
   3. విద్యా హక్కు
   4. సమాచార హక్కు
2. ఆస్తి హక్కు ప్రాథమిక హక్కు కాదని తెలిపే రాజ్యాంగ సవరణ?
   1. 42వ సవరణ 2. 44వ సవరణ
   3. 46వ సవరణ 4. 40వ సవరణ
3. పనిచేసే ప్రదేశాల్లో మహిళలను లైంగికంగా వేధించకుండా ఉండటానికి సుప్రీంకోర్టు మార్గ దర్శకత్వాలు ఇచ్చిన కేసు ఏది?
   1. విశాఖ 2. మేనకాగాంధీ
   3. నిర్భయ 4. మోహిని జైన్
4. జాతీయ అత్యవసర పరిస్థితి విధించిన కాలంలో రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ సస్పెండ్ చేయడానికి వీలు లేదు?
   1. ఆర్టికల్ 32 2. ఆర్టికల్ 21
   3. ఆర్టికల్ 19 4. ఆర్టికల్ 15
5. కింది వాక్యాలను పరిశీలించండి.
   ఎ. విద్యా హక్కు చట్టం 2009 సంవత్సరంలో ఆమోదించారు
   బి. విద్యా హక్కు చట్టం విద్యను ప్రాథమిక హక్కుగా ప్రకటించింది
   సి. 6-14 సంవత్సరాల్లోపు పిల్లలందరికీ ఉచిత & నిర్బంధ విద్య అందించాలని విద్యాహక్కు చట్టం ప్రకటించింది
   పై వ్యాక్యాల్లో ఏది/ ఏవి సరైనవి?
   1. ఎ, బి 2. బి, సి
   3. ఎ, సి 4. ఎ, బి, సి
6. కింది వాటిలో సరైన జత ఏది?
   1. ఎ.డి.ఎమ్. జబల్‌పూర్- అత్యవసర పరిస్థితి విధించిన వాజ్యం సమయంలో పౌరహక్కులు
   2. విశాఖ వ్యాజ్యం- కేంద్ర రాష్ట్ర సంబంధాలు
   3. ఇందిరా సాహ్నీ- పని ప్రదేశంలో మహిళల హక్కులు వాజ్యం
   4. కర్తార్ సింగ్ వ్యాజ్యం- మైనారిటీల హక్కులు సరైన సమాధానం
   1. ఎ 2. బి 3. సి 4. డి
7. వ్యక్తిగత స్వేచ్ఛకు రక్షణ కవచమని కింది వాటిలో దేన్ని పేర్కొంటారు?
   1. మాండమస్ 2. హెబియస్ కార్పస్
   3. కోవారెంటో 4. సెర్షియోరరీ
8. భారత రాజ్యాంగంలో ఆస్తి హక్కు అనేది?
   1. చట్టపరమైన హక్కు
   2. ప్రాథమిక హక్కు
   3. సహజ హక్కు
   4. ఒక ఆదేశిక సూత్రం
9. సెల్వి VS కర్ణాటక ప్రభుత్వం అనే ప్రముఖ తీర్పు కింది వాటిలో ఏ అంశానికి సంబంధించింది?
   1. నార్కో- విశ్లేషణ పరీక్షలు
   2. ఎన్‌కౌంటర్ హత్యలు
   3. మరణ శిక్ష
   4. అరెస్టయిన వ్యక్తులకు బేడీలు వేయడం
10. భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులకు కింది వాటిలో దేన్ని చేర్చారు?
    1. పదోన్నతిలో షెడ్యూల్డ్ కులాలు & షెడ్యూల్డ్ తెగల వారికి రిజర్వేషన్లు
    2. బాల కార్మికుల రద్దు
    3. 14 ఏళ్లు వచ్చే వరకు పిల్లలకు ఉచిత నిర్బంధ విద్య
    4. ఎవరి ఇంటిపై వారు జాతీయ పతాకాన్ని ఎగురవేసుకోవడం
11. కింది వాటిలో ఏ హక్కును డా. బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగపు గుండె, ఆత్మగా భావించాడు?
    1. వాక్ స్వాతంత్ర్యపు హక్కు
    2. రాజ్యాంగ పరిహారపు హక్కు
    3. సమానత్వపు హక్కు
    4. మత స్వాతంత్ర్యపు హక్కు
12. పీఠిక సవరణ యోగ్యత గురించి తొలిసారి ఏ కేసులో గుర్తించబడింది?
    1. కేశవానంద భారతి కేసు
    2. మినర్వామిల్స్ కేసు
    3. ఎల్ఐసీ ఆఫ్ ఇండియా కేసు
    4. గోలక్‌నాథ్ కేసు
13. రాజ్యాంగ పీఠికను ఇప్పటి వరకు ఎన్నిసార్లు సవరించారు?
    1. ఒకసారి 2. రెండుసార్లు
    3. మూడుసార్లు 4. సవరించలేదు
14. కింది ప్రత్యక్ష ప్రజాస్వామ్య పద్ధతులతో భారతదేశంలో అమల్లో ఉన్నది ఏది?
    1. రిఫరెండం 2. రీకాల్
    3. ఇనిషియేటివ్ 4. ఏదీకాదు
15. కింది వాటిలో భారత రాజ్యాంగానికి చేసిన సవరణల్లో అతి పెద్దవి?
    ఎ. 7 బి. 42 సి. 44
    డి. 73 ఇ. 74
    1. ఎ, బి, సి 2. డి, ఇ
    3. బి, సి, డి, ఇ 4. పైవన్నీ
16. మినీ రాజ్యాంగం అని ఏ సవరణను పేర్కొంటారు?
    1. 42 2. 44
    3. 73 4. 74
17. పార్లమెంట్ రాజ్యాంగ స్వరూపాన్ని సవరించలేదని సుప్రీంకోర్టు ఏ సవరణలో పేర్కొంది?
    1. కేశవానంద భారతి కేసు
    2. గోలక్‌నాథ్ కేసు
    3. మినర్వామిల్స్ కేసు
    4. ఎస్.ఆర్.బొమ్మై కేసు
18. భారత రాజ్యాంగంలో ప్రపంచంలో అతి పెద్ద రాజ్యాంగం అవడానికి కారణం కానిది?
    1. దేశ విస్తృత భూభాగం
    2. 1935 భారత ప్రభుత్వ చట్ట ప్రభావం
    3. కేంద్ర- రాష్ట్రాలకు వేర్వేరు రాజ్యాంగాలుండటం
    4. రాజ్యాంగ పరిషత్‌లో న్యాయవాదుల ఆధిక్యత ఉండటం
19. భారత రాజ్యాంగ సవరణకు ఆధారమైన నిబంధన ఏది?
    1. 365 2. 368
    3. 370 4. 375
20. కింది వాటిలో ఏ అంశాన్ని రాష్ట్రాల భాగ స్వామ్యంతో పార్లమెంట్ సవరిస్తుంది?
    1. 7వ షెడ్యూల్
    2. రాష్ట్రాల పునర్వ్య వ్యవస్థీకరణ
    3. ప్రాథమిక హక్కులు
    4. నాలుగో భాగం

21. జతపరచండి.

| భారత సమాఖ్య వర్ణన | వర్ణన చేసినవారు |
|---|---|
| ఎ. స్వరూపంలో సమాఖ్యతత్వంలో ఏక కేంద్రం | 1. కె.సి.వేర్ |
| బి. భారత్ ఒక బేరమాడు సమాఖ్య | 2. మోరిస్ జోన్స్ |
| సి. సహకార సమాఖ్య | 3. గ్రాన్‌విల్ ఆస్టిన్ |
| డి. కేంద్రీకృత ధోరణులు గల సమాఖ్య | 4. ఐవర్ జెన్నింగ్స్ |

1. ఎ-1, బి-2, సి-3, డి-4 2. ఎ-3, బి-1, సి-2, డి-4
3. ఎ-2, బి-4, సి-3, డి-1 4. ఎ-4, బి-3, సి-1, డి-4



22. భారత పార్లమెంటరీ ప్రభుత్వ విధాన లక్షణం కానిది?
    1. నామమాత్ర, వాస్తవ కార్యనిర్వాహక కుటుంబం
    2. మెజారిటీ పార్టీ పాలన
    3. మంత్రులు వ్యక్తిగతంగా రాష్ట్రపతికి బాధ్యులు
    4. మంత్రి మండలి ఉమ్మడిగా పార్లమెంట్‌కు బాధ్యత వహించాలి
23. 'చట్టం నిర్ధారించిన పద్ధతి' అనే ప్రక్రియ ఏ నిబంధనలో ఉంది?
    1. 14 2. 21 3. 30 4. 32
24. భారత న్యాయ వ్యవస్థ లక్షణం ఏది?
    1. ఏకీకృత న్యాయ వ్యవస్థ
    2. స్వతంత్ర న్యాయ వ్యవస్థ
    3. పార్లమెంట్ సార్వభౌమాధికారంతో కూడిన న్యాయ సమీక్షాధికారం
    4. పైవన్నీ
25. సార్వజనీన వయోజన ఓటు హక్కు వయస్సును ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 21 నుంచి 18కి తగ్గించారు?
    1. 60 2. 61 3. 62 4. 63
26. కింది వాటిలో భారత రాజ్యాంగ లక్షణం ఏది?
    1. ఏక పౌరసత్వం
    2. స్వతంత్ర రాజ్యాంగ వ్యవస్థలు
    3. అత్యవసర పరిస్థితి 4. పైవన్నీ

27. జతపరచండి.

| సెక్షన్-ఎ రాజ్యాంగ ఆధారం | సెక్షన్-బి గ్రహించిన అంశాలు |
|---|---|
| ఎ. భారత ప్రభుత్వ చట్టం -1935 | 1. అత్యవసర పరిస్థితి |
| బి. బ్రిటన్ | 2. శాసన నిర్మాణ ప్రక్రియ |
| సి. అమెరికా | 3. రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియ |
| డి. ఐర్లాండ్ | 4. రాష్ట్రపతి ఎన్నిక ప్రక్రియ |
| ఇ. కెనడా | 5. సుప్రీంకోర్టు సలహా అధికార పరిధి |

1. ఎ-1, బి-2, సి-3, డి-4, ఇ-5 2. ఎ-3, బి-2, సి-5, డి-1, ఇ-4
3. ఎ-3, బి-4, సి-5, డి-1, ఇ- 2 4. ఎ-4, బి-5, సి-1, డి-2, ఇ-3

28. కింది వాటిలో తప్పు జత ఏది?
    1. ఆస్ట్రేలియా రాజ్యాంగం- ఉమ్మడి జాబితా, వ్యాపార స్వేచ్ఛ, పార్లమెంటు ఉమ్మడి సమావేశం
    2. జర్మనీ రాజ్యాంగం - అత్యవసర పరిస్థితిలో ప్రాథమిక హక్కుల సస్పెన్షన్
    3. రష్యా-పీఠికలో గల సామాజిక, రాజకీయ, ఆర్థిక, న్యాయ భావన
    4. సౌతాఫ్రికా- రాజ్యసభకు నామినేషన్ విధానం
29. భారత రాజ్యాంగంలో ఏ భాగాన్ని మాగ్నాకార్టాగా వర్ణిస్తారు?
    1. 3వ భాగం 2. 4వ భాగం
    3. 5వ భాగం 4. మొదటి భాగం
30. ప్రస్తుతం ఆస్తి హక్కు రాజ్యాంగంలోని ఏ భాగంలో ఉంది?
    1. 3వ భాగం 2. 4వ భాగం
    3. 12వ భాగం 4. 15వ భాగం
31. ప్రాథమిక హక్కుల లక్షణం కానిదేది?
    1. ప్రాథమిక హక్కులు నిరపేక్షకమైనవి
    2. ప్రాథమిక హక్కులు రాజ్యకార్యకలాపాలకు విరుద్ధంగా ఇవ్వబడతాయి
    3. ఇవి న్యాయ సమ్మతమైనవి
    4. వీటికి న్యాయ స్థానాల రక్షణ ఉంటుంది.
32. కింది సంఘటనలు పరిశీలించండి.
    ఎ. భారతదేశంలో నాలుగో సాధారణ ఎన్నికలు
    బి. హర్యానా రాష్ట్ర ఏర్పాటు
    సి. మైసూర్‌కు కర్ణాటక రాష్ట్రంగా పేరు
    డి. మేఘాలయ, త్రిపుర పూర్ణ రాష్ట్రాలు కావడం
    కింది వాటిలో ఏది సరైన క్రమాను సవరణ పద్ధతిలో ఉంది?
    1. బి, ఎ, డి, సి 2. డి, సి, బి, ఎ
    3. బి, సి, డి, ఎ 4. డి, ఎ, బి, సి
33. కింది జతల్లో ఏది సరిగా జతపరచలేదు?
    1. రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ చట్టం- ఆంధ్రప్రదేశ్
    2. యానాడు సంధి- అస్సాం
    3. బిలాస్‌పూర్ రాష్ట్రం- హిమాచల్ ప్రదేశ్
    4. 1966 సంవత్సరం- గుజరాత్ రాష్ట్రంగా ఏర్పడింది.
34. భారత యూనియన్‌లో పూర్తిస్థాయి రాష్ట్రాలుగా చేరిన వాటి సరైన కాలాను క్రమం కింది వాటిలో ఏది?
    1. సిక్కిం-అరుణాచల్‌ప్రదేశ్- నాగాలాండ్ -హర్యానా
    2. నాగాలాండ్- హర్యానా- సిక్కిం- అరుణాచల్‌ప్రదేశ్
    3. సిక్కిం- హర్యానా- నాగాలాండ్-అరుణాచల్‌ప్రదేశ్
    4. నాగాలాండ్- అరుణాచల్ ప్రదేశ్- సిక్కిం- హర్యానా
35. 1953లో ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన ఆంధ్రరాష్ట్ర రాజధాని ఏది?
    1. గుంటూర్ 2. నెల్లూరు
    3. కర్నూల్ 4. వరంగల్
36. రాజ్యాంగ సవరణలను సంబంధిత ప్రాథమిక హక్కులతో జతపరిచి సరైన జవాబు ఇవ్వండి.

| లిస్ట్-1 | లిస్ట్-2 |
|---|---|
| ఎ. మొదటి సవరణ | 1. విద్యా హక్కు |
| బి. 86వ సవరణ | 2. సంఘాలు ఏర్పాటు చేసే స్వేచ్ఛ |
| సి. 97వ సవరణ | 3. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగాలకు ప్రమోషన్లల్లో రిజర్వేషన్లు |
| డి. 77వ సవరణ | 4. వాక్ స్వేచ్ఛ |
| | 5. సమానత్వపు హక్కు |

1. ఎ-1, బి-3, సి-2, డి-5
2. ఎ-4, బి-1, సి-2, డి-3
3. ఎ-5, బి-1, సి-2, డి-3
4. ఎ-2, బి-1, సి-5, డి-3

37. కింద ఇచ్చిన తీర్పుల్లో ఏది సుప్రీంకోర్టు తీర్పు ద్వారా తలెత్తిన ఇబ్బందులు అధిగమించడానికి దానికి 15వ అధికరణలో (4)వ క్లాజ్‌ను రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చారు?
    1. స్టేట్ ఆఫ్ మద్రాస్ Vs చంపకం దొరై రాజన్
    2. ఇందిరా సాహ్నీ Vs యూనియన్ ఆఫ్ ఇండియా
    3. రాంసింగ్ Vs యూనియన్ ఆఫ్ ఇండియా
    4. ఎం.ఆర్. బాలాజీ Vs స్టేట్ ఆఫ్ మైసూర్

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1.1 | 2. 2 | 3. 1 | 4. 2 |
| 5. 4 | 6. 1 | 7. 2 | 8. 1 |
| 9. 1 | 10.3 | 11.2 | 12.1 |
| 13.1 | 14.4 | 15.4 | 16.1 |
| 17.1 | 18.3 | 19.2 | 20.1 |
| 21.1 | 22.4 | 23.2 | 24.4 |
| 25.2 | 26.4 | 27.1 | 28.4 |
| 29.1 | 30.3 | 31.1 | 32.1 |
| 33.4 | 34.2 | 35.3 | 36.3 |
| 37.1 | | | |

**విన్నర్స్ పబ్లికేషన్స్ సౌజన్యంతో..**